ఎమ్మెల్యే ఆర్కే ఆర్థిక సాయం

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరులో అనారోగ్యంతో మృతి చెందిన దానబోయిన శివరామయ్య కుటుంబానికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) అందించిన ఆర్థిక సాయాన్ని బుధవారం పార్టీ నాయకులు అందజేశారు. రూ.10 వేల సాయాన్ని మార్కెట్‌యార్డు చైర్మన్ షేక్ బాజీ చేతుల మీదగా అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ షేక్ సుభాని, సచివాలయ కన్వీనర్ దుళ్ల సాంబశివరావు, వీర వసంతరావు పాల్గొన్నారు.

విద్యారంగంలో సమూల మార్పులు

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)


శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, పక్కన ఎమ్మెల్యే ఆర్కే

తాడేపల్లిరూరల్: విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) పేర్కొన్నారు. దుగ్గిరాల జిల్లా పరిషత్ పాఠశాల, రేవేంద్రపాడు జిల్లా పరిషత్ పాఠశాలల్లో నాడు- నేడు కింద చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధనకు ఆనాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి చేస్తే, ఈనాడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేత చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నాడు నేడు కింద శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరించినట్లు చెప్పారు. దుగ్గిరాల మండలంలోనే నాడు- నేడు కింద 12 కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో వస్తున్న సమూలమైన మార్పులను పరిశీలించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి విద్యాశాఖ అధికారులు, మంత్రులు వచ్చి పరిశీలిస్తున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎం.లక్ష్మీనారాయణ, ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, దుగ్గిరాల సర్పంచి బాణావత్ కుషీబాయి, రేవేంద్రపాడు సర్పంచి పణుకూరి మేరమ్మ, దుగ్గిరాల బాలుర జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం బాలసుందరం, రేవేంద్రపాడు పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు సహకరించాలి

తాడేపల్లిరూరల్: మంగళగిరి- తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని కుంచనపల్లిలో కోటి రూపాయలతో నిర్మించనున్న ప్రధాన రహదారి విస్తరణ, మార్కింగ్ పనులను ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ప్రధాన రహదారి అయిన ప్రాతూరు రోడ్ దగ్గర నుంచి కుంచనపల్లి వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. ప్రజలందరూ సహకరించి ఆక్రమణలు తొలగిస్తే సోమవారం నుంచి పనులు చేపడతామని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో మురుగునీటి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డి.ఇ.లు కృష్ణారెడ్డి, రెహమాన్, ఎ.ఇ.లు కిషోర్, ప్రవీణ్, వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్‌రాజు, వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ మిరియాల రాంబాబు, మాజీ సర్పంచులు గడ్డం తాతయ్య, చిలకయ్య, వైస్ సర్పంచి అమరా నాగయ్య, కూరపాటి సాంబిరెడ్డి, డేవిడ్ పాల్గొన్నారు.


రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు తదితరులు

కేఎల్‌యూను సందర్శించిన విజ్ఞాన్ వైస్ చాన్సలర్



తాడేపల్లిరూరల్: కేఎల్ యూనివర్సిటీని విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ నాగభూషణ్ బుధవారం సందర్శించారు. యూనివర్సిటీలో మూడురోజులుగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ కార్యశాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగభూషణ్ మాట్లాడుతూ 2050 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 150 కోట్ల మందికి మెదడుకు సంబంధించిన వ్యాధులు సోకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మెదడు సమస్యలను త్వరితగతిన గుర్తించడానికి ఆధునాతన టెక్నాలజీ అవసరమని అన్నారు. కేఎల్‌యు ఆధ్వర్యంలో కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ ప్రోత్సాహంతో జరుగుతున్న అంతర్జాతీయ కార్యశాల ఎంతో ఉపయుక్తమని అన్నారు. అనంతరం డాక్టర్ నాగభూషణ్‌ను కేఎల్‌యూ ప్రో చాన్సలర్ డాక్టర్ కేఎస్ జగన్నాథరావు, పరిశోధనలు, అభివృద్ధి డీన్ డాక్టర్ జయకుమార్ సింగ్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ కె.శ్రీనివాసులు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.సుమన్, కార్యక్రమ ముఖ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ ఎం.వసుజాదేవి, కో ఆర్డినేటర్లు ఆచార్యులు శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మి, సౌమ్య, శోభారాణి పాల్గొన్నారు.

26న చలో ధర్నా చౌక్ కార్యక్రమం

మంగళగిరి: ముస్లిం హక్కుల పరిరక్షణకై నవరంగ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన తలపెట్టిన చలో ధర్నా చౌక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎస్‌కే జలీల్ కోరారు. బుధవారం ఆయన కార్పొరేషన్ పరిధి పెదవడ్లపూడిలోని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని కులాల కంటే ముస్లింలు ఎంతో వెనుకబడి ఉన్నారని, రాష్ట్రంలో ఉన్న 70 వేల ఎకరాల వక్ఫ్ భూములను నిరుపేద ముస్లింలకు, ఇళ్లు లేని ముస్లింలకు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ఫిరంగిపురం: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని వేమవరంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. వేమవరం గ్రామానికి చెందిన కొమరవెల్లి దుర్గ(40) భర్త దుర్గాప్రసాద్‌తో కలసి ఏడునెలల కిందట గ్రామశివారులోని కోళ్ల ఫారంలో పనిలో చేరారు. కాగా కొద్దినెలల కిందట కుమార్తెకు వివాహం చేశారు. దానిలో భాగంగా ఆమెకు వస్తువులు సమకూర్చాలని అనుకుంటు ఉండగా అందుకు ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో మదనపడుతూ ఉండేది. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఎలుకల మందు తీసుకుంది. దీంతో ఆమెను చికిత్సకోసం గుంటూరులోని గవర్నమెంట్ వైద్యశాలకు చికిత్సకోసం తరలించారు. చికిత్సపొందుతూ మృతిచెందింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చల్లా కిషోర్ తెలిపారు.

తుళ్లూరు సీఐ-1గా శరత్‌బాబు

నగరంపాలెం: తుళ్లూరు పోలీస్‌స్టేషన్ సీఐ-1గా శరత్‌బాబు నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన ఆనందరావు తుళ్లూరు పోలీస్‌స్టేషన్ సీఐ-2గా బదిలీ అయ్యారు. అదే విధంగా సీఐ-2గా విధులు నిర్వర్తించిన ఎం.శేషగిరిరావును వీఆర్‌కు పంపుతూ ఐజీ పాలరాజు ఉత్తర్వులు విడుదల చేశారు.

వన్‌టౌన్ ఎస్ఐగా సుబ్బయ్య

తెనాలి రూరల్: తెనాలి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా వై.సుబ్బయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 1989 బ్యాచ్‌కు చెందిన ఆయన పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పని చేశారు. ఎస్ఐగా ఉద్యోగోన్నతి పొంది గుంటూరు నల్లపాడులో ఏడాది పని చేశారు. అనంతరం ఒంగోలు ఇంటెలిజెన్స్ విభాగంలో పని చేస్తూ బదిలీపై తెనాలి వచ్చారు.

వీఐటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్లాక్ చైన్ ప్రారంభం

తాడికొండ: వీఐటీ- ఏపీ విశ్వవిద్యాలయంలో ఐడీఎస్ (ఇన్ఫర్మేషన్ డేటా సిస్టమ్స్) సహకారంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్లాక్ చైన్‌ను బుధవారం ప్రారంభించారు. అతిథులుగా డాక్టర్ జి.విశ్వనాథన్(ఫౌండర్, చాన్సలర్, వీఐటీ), అరవింద్ వోరుగంటి(వైస్ ప్రెసిడెంట్, ఇన్ఫర్మేషన్ డేటా సిస్టమ్స్), సునీల్ యడవల్లి(బిజినెస్ హెడ్, ఇన్ఫర్మేషన్ డేటా సిస్టమ్స్) హాజరయ్యారు. సందర్భంగా డాక్టర్ జి.విశ్వనాథన్ మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ డేటా సిస్టమ్స్ సహకారంతో బ్లాక్ చైన్ లో భారతదేశంలోనే మొట్టమొదటి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విఐటి -ఏపీ విశ్వవిద్యాలయంలో స్థాపించటం ఆనందంగా ఉందని తెలిపారు. వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్‌వీ కోటారెడ్డి మాట్లాడుతూ పరిశోధనలలో ఎల్లప్పుడూ ముందు ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో రమణి బాలసుందరం(ట్రస్టీ, వీఐటీ- భోపాల్), డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి(రిజిస్ట్రార్), డాక్టర్ ప్రదీప్ రెడ్డి(డీన్, స్కోప్), డాక్టర్ ప్రభా సెల్వరాణి(చైర్ ప్రొఫెసర్ ఆఫ్ బ్లాక్ చైన్ సీఓఈ) పాల్గొన్నారు.


సెంటర్‌ను ప్రారంభిస్తున్న వీఐటీ వైస్ ప్రెసిడెంట్ అరవింద్ తదితరులు

కార్మికురాలికి చేయూత



నగరంపాలెం: కోకాకోలా ఫ్యాక్టరీలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికురాలు పి.రత్నకుమారి గత నెల 29న గాయపడింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం కుదుటపడింది. మానవతా దృక్పథంతో డెప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ (గుంటూరు) శివకుమార్‌రెడ్డి స్పందించి, ఆర్థిక సాయం అందించారు. ఆయన స్ఫూర్తితో మంగళగిరి ఫైర్ అధికారి వెంకటేశ్వర్లు, బాయిలర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఫ్యాక్టరీలోని ఉద్యోగులు అందరూ కలసి రూ.30 వేలు సహాయం చేశారు. కార్మికులంతా తోటి వారికి సాయం చేయాలని, ప్రమాదాలు వాటిల్లకుండా యాజమాన్యం జాగ్రత్తలు తీసుకోవాలని శివకుమార్‌రెడ్డి తెలిపారు.

రేపు సీపీఎం బహిరంగ సభ

తాడేపల్లిరూరల్: నిత్యావసర ధరలు తగ్గించాలని కోరుతూ గుంటూరులో శుక్రవారం నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు ఈమని అప్పారావు కోరారు. దుగ్గిరాల మండలం తుమ్మపూడిలో పార్టీ సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశానికి మన్నవ నాగమల్లేశ్వరరావు అధ్యక్షత అధ్యక్షత వహించారు. అప్పారావు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసరాల ధరలు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటర్ సంస్థలకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. అనంతరం బహిరంగ సభ కరపత్రాలు ఆవిష్కరించారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, గ్రామ కార్యదర్శి ఎం. నరసింహారావు, బి.చిరంజీవి, ఎం.ఇందిర, కృష్ణవేణి పాల్గొన్నారు.

తాడికొండ: సీపీఎం ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించనున్న సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి కోరారు. తుళ్లూరులో జనరల్ బాడీ సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో సీపీఎం నాయకులు పేరం బాబూరావు, రాజధాని కార్యదర్శి డివిజన్ కార్యవర్గసభ్యులు ఎస్.భాగ్యరాజు, వెంకటేశ్వరరావు, ఇ.రాములు పాల్గొన్నారు.

నేడు విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం


ఇప్పటంలో కొత్తగా నిర్మించిన హనుమాన్ లక్ష్మణ సమేత సీతారామస్వామి దేవస్థానం

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని ఇప్పటంలోని శ్రీ హనుమాన్ లక్ష్మణ సమేత సీతారామస్వామి వార్ల నూతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం నిర్వహించనున్నారు. దేవాలయానికి స్థలాన్ని మున్నంగి సాంబిరెడ్డి, వెంకాయమ్మ దంపతులు ఇచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు జరిగే విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు హాజరు కానున్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

రూరల్ క్రిస్టియన్ కళాశాలలో వ్యాస రచనపోటీలు



ఫిరంగిపురం: మండల కేంద్రంలోని రూరల్ క్రిస్టియన్ జూనియర్ కళాశాలలో బుధవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, జానపద పాటల పోటీలు బుధవారం నిర్వహించారు. పోటీల్లో ఎంపికైనవారిని గురువారం ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ సుదర్శన్ చెప్పారు. పోటీల్లో మార్నింగ్‌స్టార్ కళాశాల, డాక్టర్ స్వర్ణలత జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలని వినతి

ఫిరంగిపురం: వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీఓఏ సంఘ నాయకులు ఎంపీడీఓ డి.అనూరాధ, ఏపీఎం సుజాతకు వినతిపత్రాలు బుధవారం అందజేశారు. వారు మాట్లాడుతూ తమకు చెల్లించే వేతనాలు మండల సమాఖ్య, గ్రామసమాఖ్య ద్వారా కాకుండా వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు నేరుగా జమచేయాలని చెప్పారు. అర్హత ఉన్న వీఓఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, మెర్జింగ్ విధానం నిలిపివేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో జి.వాణి, టి.శారద, ఎం.కుమారి, డి.శ్రీలక్ష్మి, పి.కోటేశ్వరి, పి.శిరీష, ఎం.సుజాత ఉన్నారు.


సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీఓ అనూరాధకు వినతిపత్రం అందజేస్తున్న వీఓఏలు

వాడుక భాష పితామహుడు గిడుగు


ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్


గిడుగు జయంతి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవర ప్రసాద్

గుంటూరు వెస్ట్: తెలుగును వ్యవహారిక భాషగా తీర్చిదిద్దిన గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు కృషి మరువలేనిదని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవర ప్రసాద్ కొనియాడారు. గిడుగు జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారితో కలసి నిర్వహించిన కవి సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ భాషకు లేని అద్భుతమైన పద్యాలు, కవి సమ్మేళనాలు తెలుగు భాష సొంతమని పేర్కొన్నారు. ఉపాధి కోసం ఇతర భాషలు నేర్చుకోవచ్చని, మాతృభాష మాత్రం తల్లితో సమానమని పేర్కొన్నారు. జేసీ రాజకుమారి మాట్లాడుతూ గిడుగు జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 29 వరకు తెలుగు భాషా వారోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా చిన్నారులకు, యువతకు వ్యాసరచన, వక్తృత్వం, తెలుగు పద్యాల్లో పోటీలు నిర్వహించి, ఈ నెల 29న బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. అనంతరం గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ, డీఆర్వో చంద్రశేఖరరావు, గుంటూరు ఆర్డీవో ప్రభాకరరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ దేవి


ఆహారాన్ని స్వయంగా రుచి చూస్తున్న ఫుడ్ కమిషన్ మెంబర్ దేవి

తెనాలి రూరల్: విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసమే మెనూలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సమూల మార్పులు తీసుకువచ్చారని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ జి. దేవి తెలిపారు. తెనాలి పట్టణ ఆర్ఆర్ నగర్‌లోని గిరిజన గురుకుల పాఠశాలను ఆమె బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించడంతో పాటు స్వయంగా రుచి చూశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల్ని వినియోగించుకుని జీవితంలో ఉన్నత స్థితికి చేరాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్రంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత సంతృప్తికరంగా ఉందని తెలిపారు. అనంతరం పెదరావూరు జెడ్పీ హైస్కూలుకు వెళ్లారు. అక్కడ ఎక్కువ మంది విద్యార్థులు ఇళ్ల నుంచే భోజనం తీసుకురావడంపై అసహనం వ్యక్తం చేశారు. ఆమె వెంట జిల్లా పౌరసరఫరా అధికారి కోమలి పద్మ, ఏఎస్‌డబ్ల్యూవో జి. శైలజ, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వి. భిక్షాలు, ఎంఈవో మేకల లక్ష్మీనారాయణ, తూనికలు కొలతలు, ఐసీడీఎస్ అధికారులు, వివిధ హాస్టళ్ల వార్డెన్లు ఉన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తే చర్యలు

తెనాలి అర్బన్: సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల్ని విక్రయిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ శానిటరి ఇన్‌స్పెక్టర్లు హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంగానమ్మపేటలోని ప్లాస్టిక్ విక్రయ దుకాణాల్లో బుధవారం తనిఖీలు చేశారు. పలు దుకాణాలకు అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా శానిటరి ఇన్‌స్పెక్టర్లు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల్ని ప్రభుత్వం నిషేధించిందని తెలిపారు.వాటిని విక్రయించినా, ఉపయోగించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్లు అకు రాతి రామచంద్రరావు, అనుపమ, ప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

వేలము ప్రకటన

బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ నందు ఈ దిగువ తెల్పిన రైతులు పసుపును హామీగా వుంచి ఋణము పొందియున్నారు. వారి యొక్క ఋణము వాయిదా మీరినది. వారికి ఎన్ని పర్యాయములు నోటీసులు ఇచ్చిననూ ఋణము చెల్లించనందున వారి యొక్క పసుపును ఈ దిగువ ఉదహరించిన విధముగా సహకార సంఘముల చట్టం ప్రకారము వేలము వేయబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ది.25-08-2023 ఉదయం 11.00 లకు, దుగ్గిరాల, వెల్లటూరు, గుంటూరు గ్రామములో

S.No	G.No	NAME	L.No.	QTS	DATE OF DISBURS	AMOUNT	STOCK PLACE
1	936బి	త్రిపురనేని సుప్రియ భర్త సురేంద్రబాబు, పెదలంక	950ఎ	52	13.11.2018	200000	ప్రైవేటు గోదాం వెల్లటూరు
2	5441	యార్లగడ్డ రత్నగోపాలరావు తండ్రి సీతారామయ్య, పెదలంక	929	77	30.03.2019	990000	ప్రైవేటు గోదాం వెల్లటూరు
3	421బి	మూల్పూరి రాజేంద్రప్రసాద్ తండ్రి అంజయ్య, వెల్లటూరు	1487	220	15.10.2019	950000	శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్, దుగ్గిరాల
4	422బి	మూల్పూరి తులసీరామ్ తండ్రి శివయ్య, వెల్లటూరు	1488	302	15.10.2019	1000000	శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్, దుగ్గిరాల
5	461బి	మండవ రవీంద్రబాబు తండ్రి రమణయ్య, వెల్లటూరు	1489	204	15.10.2019	880000	శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్, దుగ్గిరాల
6	503బి	బాలిన మురళి తండ్రి కోటయ్య, వెల్లటూరు	1490	263	16.10.2019	1000000	శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్, దుగ్గిరాల
7	4244	గోగినేని శేషగిరిరావు తండ్రి రామయ్య, చింతమోటు	1150	225	31.01.2019	990000	ప్రైవేటు గోదాం వెల్లటూరు
8	845బి	కోన వెంకటేశ్వరరావు తండ్రి బ్రహ్మయ్య, కొల్లూరు	1476	231	22.06.2019	880000	సెంట్రల్ వేర్ హౌస్ వడ్లమూడి
9	753బి	పంద్రాజు వీరరాఘవయ్య తండ్రి వెంకటేశ్వర్లు, కొల్లూరు	1347	238	04.06.2019	950000	సెంట్రల్ వేర్ హౌస్ వడ్లమూడి
10	3438	మట్టిపల్లి పూర్ణచంద్రరావు తండ్రి రాధాకృష్ణయ్య, పెదలంక	1387	254	29.06.2019	1000000	శ్రీ సింహపురి లక్ష్మీ [illegible]
11	770బి	సుగ్గున విష్ణువర్ధనరావు తండ్రి [illegible], సుగ్గునలంక	1367	198	12.06.2019	750000	సెంట్రల్ వేర్ హౌస్ దుగ్గిరాల
12	763బి	సుగ్గున శ్రీరామకృష్ణ తండ్రి [illegible], సుగ్గునలంక	1359	320	18.06.2019	1000000	సెంట్రల్ వేర్ హౌస్ దుగ్గిరాల
13	760బి	బుర్రముక్కు కోటిసూర్యప్రకాశరెడ్డి తండ్రి [illegible]రెడ్డి, కుంచవల్లి	1641	290	26.06.2019	1000000	శుభంమహేశ్వరికోల్డ్ స్టోరేజ్, దుగ్గిరాల
14	762బి	భీమవరపు సరిత భర్త మహేశ్వరరెడ్డి, [illegible]	1642	291	26.06.2019	1000000	శుభంమహేశ్వరికోల్డ్ స్టోరేజ్, దుగ్గిరాల
15	771బి	బరుమగడ్డ [illegible] తండ్రి [illegible], కుంచవల్లి	1643	270	26.06.2019	1000000	శుభంమహేశ్వరికోల్డ్ స్టోరేజ్, దుగ్గిరాల
16	772బి	బరుమగడ్డ ప్రసాద్ తండ్రి [illegible], కుంచవల్లి	1644	267	26.06.2019	1000000	శుభంమహేశ్వరికోల్డ్ స్టోరేజ్, దుగ్గిరాల
17	896బి	[illegible] తండ్రి [illegible], కుంచవల్లి	1645	265	26.06.2019	980000	శుభంమహేశ్వరికోల్డ్ స్టోరేజ్, దుగ్గిరాల
18	3068	మట్టిపల్లి రమేష్ బాబు తండ్రి వెంకటరత్నం, పెదలంక	1123	67	30.03.2019	300000	ప్రైవేటు గోదాం వెల్లటూరు
19	623బి	[illegible] రామిరెడ్డి తండ్రి కోటిరెడ్డి, [illegible]	801	216	30.03.2018	950000	ఎస్.ఆర్.ఐ.సి.ఎస్ గుంటూరు
20	3089	మట్టిపల్లి రమేష్ బాబు తండ్రి వెంకటరత్నం, పెదలంక	851	131	25.05.2018	600000	ప్రైవేటు గోదాం వెల్లటూరు
21	3459	వేమూలపల్లి వెంకట్రావు తండ్రి [illegible], పెదలంక	638	214	31.03.2019	900000	సెంట్రల్ వేర్ హౌస్ దుగ్గిరాల

షరతులు:- 1) పాటలో పాల్గొనవలసినవారు వేలము సమయమునకు ముందుగా రూ. 5000/-లు ధరావత్తు చెల్లించి పాల్గొనవలెను. 2) పాట పాడుకున్న వారు సొమ్ము మొత్తమును అదేరోజున చెల్లించి సరుకును స్వాధీనపరచుకొనవలెను. 3)పాటను జరుపుటకు మరియు నిలుపదల చేయుటకు సంఘ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి పూర్తి అధికారము కలదు. 4)పూర్తి వివరముల కొరకు సంఘ ఆఫీసు పనివేళల యందు సంఘ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిని సంప్రదించవలెను.

సం/- చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, PACS, భట్టిప్రోలు

